విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 1, ఏప్రిల్ 2025

వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి..

విశాలాంధ్ర-శింగనమల : వేసవి నేపథ్యంలో వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్ సూచించారు. తలనొప్పి, తల తిరగటం, తీవ్రమైన జ్వరం కలిగియుండటం మత్తు నిద్ర కలవరింతలు, ఫిట్స్, లేదా పూర్తి అపస్మారక స్థితి ఇవన్నీ వడదెబ్బ లక్షణాలన్నారు.

తెలుపు రంగు పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలని, తలకు టోపి లేదా రుమాలు కట్టుకోవాలని, ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోస్ కలిపిన నీటిని తాగాలని, ఓరల్ రీహైడ్రేషన్ కలిపిన నీటిని తాగాలని, వడదెబ్బకు గురయిన వారిని నీడ ప్రాంతానికి చేర్చాలని, తడిగుడ్డతో, ఐస్ వాటర్ బట్టతో శరీరం అంతా తుడవాలని, శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీల కంటే లోపునకు వచ్చేవరకు ఐస్ వాటర్ బట్టతో శరీరాన్ని తుడవాలని సూచించారు,

ప్రమాదకరంగా రోడ్డు మలుపు

- హెచ్చరికల బోర్డులు కూడా ఏర్పాటు చేయని అధికారులు
- ఆదమరిస్తే అంతే సంగతులు

విశాలాంధ్ర-శింగనమల : స్థానిక శింగనమల గార్లదిన్నె రోడ్డు నమాజ్ కట్ట దగ్గర మలుపు ప్రమాదాలకు నిలయంగా మారింది, అటువైపు ఇటువైపు నుండి వచ్చిన వాహనాలు దగ్గరకు వచ్చేంత వరకు కనబడకపోవడంతో ప్రమాదాలు విపరీతంగా జరుగుతున్నాయి, అనునిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులకు చీమకుట్టినట్టైనా లేదు. మలుపులో ఓ పక్క చెరువు మరోపక్క గుట్ట .. పక్కకు పోదామంటే బయలు స్థలం లేదు, ఈ మలుపులో ఆటోలు, లారీలు, టూవీలర్లు ఒకదానికొకటి ఢీకొన్న ఘటనలు అనేకం జరిగినా అధికారుల్లో చలనం కరువైందని ప్రజలు మండిపడుతున్నారు, ఇక్కడ ఒక్క హెచ్చరిక బోర్డు కూడా లేకపోవడం గమనార్హం, ఇప్పటికైనా చెరువు పక్కన ప్రొటెక్షన్ వాల్ నిర్మించి, నమాజ్ కట్టవైపున రాళ్లను తొలగించి, మలుపులో రోడ్డు వెడల్పు చేయాలని వాహనదారులు కోరుతున్నారు,

పేదల పక్షపాతి కామ్రేడ్ తమ్మినేని రంగన్న

విశాలాంధ్ర-ఉరవకొండ : దివంగత కమ్యూనిస్టు పార్టీ నాయకులు కామ్రేడ్ తమ్మినేని రంగన్న ఆశయాలు కొనసాగించాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు కొనియాడారు. కామ్రేడ్ రంగన్న ఏడవ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం ఆయన స్వగ్రామం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలో రంగన్న స్మారక స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. అంతేకాకుండా ఉరవకొండ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో కూడా రంగన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో కామ్రేడ్ రంగన్న కీలక పాత్ర పోషించారని ఆనాటి భూ పోరాటంలోను, ఇంటి పట్టాల కోసం, జిల్లాకు సాగునీరు, తాగునీరు నీరు వంటి ప్రజా సమస్యల పరిష్కారానికి ఎన్నో పోరాటాలు చేశారని కొనియాడారు. ఛాయపురం గ్రామానికి వరుసగా ఆరు సార్లు సర్పంచ్‌గా ఎన్నికై నియోజకవర్గ రాజకీయలలో ఎంతో ఆదర్శంగా ఉండే వారని గుర్తు చేశారు. ఇప్పటి రాజకీయాలకు ఆయన జీవితం ఎంతో స్ఫూర్తిని ఇస్తుందని తెలిపారు. తండ్రి బాట లోనే తనయుడు రాజశేఖర్ కూడా సమాజానికి సేవ చేయాలనే తపన కలవాడుని ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడని పేర్కొన్నారు. రంగన్న కుమారుడు రాజశేఖర మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం సేవలను అందించడం జరుగుతుందని భవిష్యత్ లో తమ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, సీనియర్ నాయకులు గెన్నే మల్లెసీ, పురిడీ తిప్పయ్య, హెరాతురు శ్రీధర్, చెన్నా రాయుడు, చక్రధర్, సామాజికవేత్త ఆనంద్ రాజ్, ఏఐవై ఫైఫ్ నాయకులు నవీన్ బాబు, వేణు, నరేష్,రాంచరణ్ మాజీ విద్యార్థి నాయకుడుపాటిల్ నిరంజన్ గౌడ్, రాకెట్ల అశోక్, ఛాయపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదిన వేడుకలు

అతి ముఖ్యమైన రంజాన్ పండుగను సోమవారం జిల్లా వ్యాప్తంగా ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. నెల రోజుల పాటు చేపట్టిన ఉపవాస దీక్షల అనంతరం అంతా ఈద్గాలలో ఒక చోట చేరి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నమాజు అనంతరం స్నేహితులు, బంధుమిత్రులు ఒకరికొకరు ఆలింగనాలు చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రధానంగా చెప్పుకునే జకాత్ను దృష్టిలో ఉంచుకుని పేదవారికి చేతనైనంతలో డబ్బులు దానం చేశారు. బంధుమిత్రులతో కలసి విందు వేడుకల్లో పాల్గొన్నారు. మత పెద్దలు ఖురాన్‌లో సూక్తులను వివరించారు. మహమ్మద్ ప్రవక్త మానవాళికి నిర్దేశించిన మార్గాలను వెల్లడించారు.

నార్పల మండల కేంద్రంలో..

కనేకల్ మండల కేంద్రంలో..

యాడికి మండల కేంద్రంలో..

బొమ్మనహాల్ మండల కేంద్రంలో..

ఉరవకొండలో..

కూడేరులో..

గుత్తిలో ..

విశాలాంధ్ర-గుత్తి : ఈద్గా మైదానంలో సోమవారం రంజాన్ పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు, యువ నాయకుడు గుత్తి, పామిడి మండల ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ స్థానిక మైనార్టీ నాయకులు,టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలకు హాజరయ్యారు. అనంతరం ప్రభుత్వ హాజీ అబ్దుల్ హైక్ రంజాన్ పండుగ విశిష్టతను వివరించారు. గుమ్మనూరు ఈశ్వర్ ముస్లిం సోదరులను అలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా ముస్లిం మైనారిటీలకు అండగా ఉంటుందని తెలిపారు. పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు ఈద్గా మైదానానికి మరమ్మతులు చేయాలని, కబరస్థాన్లో నూతన సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని విన్నవించారు. మూడు నెలల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్‌కు శాలువాతో సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో గుత్తి టిడిపి పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి, మైనారిటీ సీనియర్ నాయకుడు కోకోకోల జిలాన్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ శీన,జక్కలచెరువు ప్రతాప్, బోయ రమేష్, పిల్లెలి కృష్ణయ్య పాల్గొన్నారు.

రంజాన్ పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలి

ఇన్సాఫ్ కమిటీ ఇన్చార్జ్ ఎస్ఎండి గౌస్

విశాలాంధ్ర-గుంతకల్ : రంజాన్ మాసం నెల రోజుల పాటు ముస్లింలు కఠోర ఉపవాస దీక్ష పాటించడం గొప్ప వరంగా భావిస్తారని.. మత సామ్రాజ్యానికి ప్రత్యేకగా రంజాన్ పండుగ వేడుకలు నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఇన్సాఫ్ కమిటీ ఇన్చార్జ్ ఎస్ఎండి గౌస్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజల మధ్య రంజాన్ ప్రత్యేకంగా సోదర స్నేహ భావాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. రంజాన్ పండుగ.. సమస్త ప్రజానీకం ఆయుఆరోగ్యాలతో పాటు ఆర్థికంగా ఎదుగుదల వెదజల్లాలని భగవంతుని ప్రార్థన రూపంలో వేడుకునేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రయాణ భద్రత నియమాలు పాటిస్తూ క్షేమంగా ఇంటికి చేరుకోవాలని కోరారు. దర్గాలకు విచ్చేయుచున్న భక్తుల కోసం పోలీసు అధికారులు భద్రత కట్టుదిడ్డం చేస్తూ విధులను నిర్వహించాలని కోరారు. పట్టణంలో అన్ని ముస్లిం కమిటీ సభ్యులు రోజా ఉన్న వారందరికీ తెల్లవారుజామున సారి ఏర్పాటు చేసుకునేందుకు ఇన్సాఫ్ కమిటీ ఇన్చార్జ్ ఎస్ఎండి గౌస్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్.కొట్టాల ఉమ్మర్ భాష, దౌలా, షబీర్, డైమండ్ నూర్, ఫర్హాన్ పాల్గొన్నారు.

ముస్లింలు అన్ని రంగాల్లో రాణించాలి : ఎంపీ అంబికా

విశాలాంధ్ర-బ్యూరో అనంతపురం : భక్తి, శ్రద్ధ, ఉపవాస దీక్షలతో రంజాన్ మాసాన్ని సోమవారంతో పూర్తి చేసుకున్న ముస్లిం సోదరులు అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ పండుగ మన అందరిలో సోదర భావాన్ని పెంపొందించి, కొత్త ఉత్సాహాన్ని నింపాలని కోరుకున్నారు. ముస్లిం సోదర, సోదరీమణులందరికీ ప్రత్యేక రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసిమెలిసి ఆనందంగా జరుపుకోవాలని, నమాజులు చేసి పిల్లలను మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని సూచించారు. పేదలకు దానధర్మాలు చేయడం ఎంతో పవిత్రమైన కార్యమని పేర్కొన్నారు. ఈద్ ప్రార్థనలో పాల్గొన్న వేలాది మంది ముస్లిం సోదరుల కోసం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నాయకత్వంలో ప్రత్యేకంగా చల్లని పానీయం ఏర్పాటు చేయించారు.

వైభవంగా కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి రథోత్సవం

విశాలాంధ్ర-గుంతకల్ : కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి రథోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిని ఆలయ ఈఓ, అనువంశిక ధర్మకర్త, వేద పండితులు, స్వాగతం పలికారు, అశేష భక్తులతో గుంతకల్ ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి, సీనప్ప, పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, లాయర్ ప్రతాప్, చిప్పిగిరి ప్రతాప్, ఆలయ ఈవో వాణి, అనువంశిక ధర్మకర్త సుగుణమ్మ పాల్గొన్నారు.

పాలిసెట్ -2025 ప్రవేశాలకు ఆహ్వానం

విశాలాంధ్ర-జెఎన్టియుపి : పదవ తరగతి పాస్ అయిన, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్యను అభ్యసించుటకు పాలిసెట్-2025 ప్రవేశ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ సి.జయచంద్ర రెడ్డి పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేది ఏప్రిల్ 15న వెబ్‌సైట్ హెచ్ టిటిపిఎస్ ://పాలిసెట్టాప్.ఎన్ఐసి.ఇన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.పాలిసేట్-2025 పరిక్ష తేది 30-04-2025. పాలిసెట్ పరీక్షకు ఉచిత శిక్షణా తరగతులు ప్రతి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏప్రిల్ ఒకటి నుండి 28 వరకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇవ్వనున్నారు. పాలిటెక్నిక్ విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వరంగ సంస్థల్లో, ప్రైయివేటు సంస్థలలో ఉద్యోగ అవకాశాలు గణనీయంగా ఉన్నాయి. పాలిటెక్నిక్ విద్య పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి ప్రాంగణ నియామక పత్రంతో పాలిటెక్నిక్ కళాశాల నుండి వెళుతున్నారు. ఈ విద్యా సంవత్సరం జి.గణేష్‌కుమార్, ఐఏఎస్, సంచాలకులు, సాంకేతిక విద్యా, శిక్షణ బోర్డ్, నైపుణ్యాభివృద్ధి వారి సహకారం వలన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులకు సుమారు 98 శాతం విద్యార్థులు అల్ట్రాటెక్, బ్లూ స్టార్, రాయల్ ఎన్ఫీల్డ్, మొదలగు కంపెనీల ప్రాంగణ నియామకలలో అర్హతను సాదించారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో అత్యదికంగా ప్రభుత్వ పాలిటెక్నిక్, అనంతపురంలో చదువు తున్న 483 మంది విద్యార్థిని విద్యార్థినులు ప్రాంగణ నియామకలలో అర్హతను సాదించారు. 4.06 లక్షల అత్యదిక వార్షిక వేతనంతో డిప్లొమా మేకానికల్, ప్రభుత్వ పాలిటెక్నిక్, అనంతపురము పలువురు విద్యార్థులు సెలక్ట్ అయ్యారు. జిల్లాలో 12 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు కలవు అందులో 8 రకాల కోర్సులు అందిస్తున్నారు. ఆటోమొబైల్, సివిల్, ఈఈఈ, ఈసీఈ, మేకానికల్, సిఎంఈ, ఎఐఎంఎల్, ఈవిటిఈ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. 3597 సీట్లు ఉన్నాయి. ఇతర వివరములకు దగ్గరలోని పాలిటెక్నిక్ కళాశాలలో సంప్రదించొచ్చు.

డాక్టరేట్ పొందిన పెద్దన్నకు సన్మానం

విశాలాంధ్ర-కూడేరు : తమిళనాడు ఆసియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీలో డాక్టరేట్ పొందిన పెద్దన్నను సోమవారం ప్రజా సంఘాల నాయకులు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.. పెద్దన్న వికలాంగుడైన గత 30 సంవత్సరాల కాలం నుండి ఎంతో ఓర్పు సహనంతో ప్రజాసేవే తన ఊపిరిగా భావించాడని.. వికలాంగ విద్యార్థుల సంక్షేమంతో పాటు మహిళల్లోచైతన్యం తీసుకురావడానికి ఎన్నో పోరాటాలు చేశారని కొనియాడారు. తమిళనాడు ఆసియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు ఆయన సేవలను గుర్తించి సమాజానికి మరింత తెలిపే విధంగా డాక్టరేట్ ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు. గతంలో కూడ పెద్దన్న ఎన్నో అవార్డులు పొందాడని భవిష్యత్తులో మరిన్ని అవార్డులు రివార్డులు డాక్టరేట్లు పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షులు చోళసముద్రం శ్రీరాములు ఎంఎస్పి ఎంఆర్పిఎస్ నాయకులు సూర్యనారాయణ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య ఉపాధ్యక్షులు ముద్దలాపురం జన్నె ఆంజనేయులు జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదినారాయణ ఉపాధ్యక్షులు వెంకట్రాముడు ప్రజా సంఘాల నాయకులు ఆరుకు రమణ కమ్మూరు వన్నూరప్ప పాత్రికేయులు ఉరవకొండ నియోజకవర్గం ఆంధ్రప్రభ పిసి ఇంచార్జ్ ఎర్రిస్వామి సిద్ధప్ప జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

శంకు చక్ర నామాలు అందజేత

విశాలాంధ్ర, గుంతకల్ : ఉగాది రోజున శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి గర్భగుడిలో స్వామి పాదాలను సూర్యకిరణాలు తాకాయి. కసాపురం లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో తలారి పరశురాముడు శకుంతలమ్మ దంపతులచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీనివాస శ్రీనివాస చక్రవర్తి వారి సతీమణి పద్మశ్రీ వారి కుమారుడు ప్రశాంత వారి చేతుల మీదగా స్వామివారికి వెండితో చేయించిన రూ.35 వేల విలువగల శంకు చక్ర నామాలతో ఆరు మూరల జంజం అందజేశారు. రవి, రామంజనమ్మ దంపతులు తమ కొడుకు పుట్టినరోజును అన్నదానం చేయించారు.

హనుమంత రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-నార్పల : మండల పరిధిలోని కేశేపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త హనుమంత రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని రాష్ట్ర అధికార ప్రతినిధి అలం నరసానాయుడు అన్నారు. సోమవారం హనుమంత రెడ్డి అనారోగ్యంతో మరణించాడన్న విషయాన్ని తెలుసుకుని ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుమారుడు లోకనాథ్‌రెడ్డిని, కుటుంబ సభ్యులను ఓదార్చారు. నాయకులు పిట్టు రంగారెడ్డి, ఎర్రినాగప్ప, తలారి కుల్లాయప్ప, నాగేంద్ర, కేశవరెడ్డి,శ్రీరాములు, వెంకటనారాయణ, పాల్గొన్నారు.

పేద మహిళలకు చీరల పంపిణీ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్.. మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా మంగళవారం మైనార్టీ తెలుగుదేశం పార్టీ నాయకుడు మున్నా మాజీ సింగల్ విండో అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున ఆధ్వర్యంలో వందమంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మాజీ మార్కెట్ డైరెక్టర్ కొత్తపల్లి మహేంద్ర, టిడిపి నాయకులు నవీన్, హనుమంతు పాల్గొన్నారు.

పూజారికి ఘన సన్మానం

విశాలాంధ్ర, ఉరవకొండ : కలెక్టర్ చేతుల మీదుగా ఉగాది పురస్కారాలు అందుకున్న జరుట్ల రాంపురం దేవాలయ ప్రధాన అర్చకుడైన నాగరాజు స్వామికి అవార్డు రావడం రావడం పట్ల వీరశైవ సంక్షేమ సమాజం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక వీరశైవ కళ్యాణమండపంలో నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సమాజం తరఫున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వీరశైవ సంక్షేమ సమాజం నాయకులు చంద్రిక మల్లికార్జున పాటిల్ నాగన్ గౌడ్ పాటిల్ నిరంజన్ గౌడ్ గంగవరం ప్రసాద్, తుద్దేకుంట, భాస్కర్‌రెడ్డి సత్యనారాయణ బొజ్జప్ప తట్రగల్లు నాగేంద్ర టీచర్ లోకేష్ వెలిగొండ గంగాధర్ పాల్గొన్నారు.

అక్కమ్మ దేవతకు పట్టువస్త్రాలు అందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కళ్యాణదుర్గం : ఉగాది పర్వ దినం సందర్భంగా కళ్యాణ దుర్గం శివార్లలో అక్కమ్మ జాతర వైభవంగా జరిగింది. సోమవారం ఉదయం అక్కదేవ తలకు, పరమేశ్వరడికి, కావేలమ్మ దేవతకి స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు పట్టు వస్త్రాలను అందించారు. తన సోదరుడు ఎర్రిస్వామితోపాటు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, సామాజిక సేవ కార్యకర్త బెస్తరపల్లి కృష్ణమూర్తి వేర్వేరుగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. కొండపై వెలసిన దొన గంగమ్మ పూజకు భక్తులు క్యూ కట్టారు.

ముస్లింల అభివృద్ధికి అండగా ఉంటా :

ముస్లిం సోదరులకు ఎల్లప్పుడు అండగా ఉంటామని ఎమ్మెల్యే సురేంద్ర బాబు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఈద్గా మైదానం వద్దకు వెళ్లి ముస్లిం సోదరులతో పాటు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్గా అభివృద్ధి కోసం నా సొంత నిధులు 5 లక్షలు, షాదిమహల్ అభివృద్ధి కూడా రూ.10 లక్షలు సొంత నిధులు ఇచ్చానన్నారు.. స్మశాన వాటికలు లేని చోట అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు.

పన్ను వసూళ్లలో తాడిపత్రి మున్సిపాలిటీ మొదటి స్థానం ...

విశాలాంధ్ర-తాడిపత్రి: మున్సిపల్ పన్ను వసూళ్లలో తాడిపత్రి మున్సిపాలిటీ మొదటి స్థానంలో ఉందని మున్సిపల్ కమిషనర్ సబ్బి శివ రామకృష్ణ సోమవారం విలేకరుల ఎదుట వెల్లడించారు. తాడిపత్రి పురపాలక సంఘంలో ఆస్తిపన్ను, ఖాళీ స్థలం పన్నుల వసూళ్ల కోసం శెలవు రోజుల్లో కూడా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. దీంతో శెలవు రోజుల్లో కూడా సుమారు రూ.35లక్షలు వసూల్ అయినట్లు చెప్పారు. ప్రభుత్వం వడ్డీలో 50 శాతం వడ్డీ తగ్గింపుతో పన్ను చెల్లింపుదారులకు రాయిలీ ఇవ్వడంతో, ప్రజలు బారులుతీరి పన్ను చెల్లింపు చేశారు. అంతేకాకుండా మొండి బకాయిలు చాలా మంది చెల్లించారు. సినిమా హాళ్లు, షాపింగ్ మాల్స్, అపార్ట్మెంట్లు పన్ను చెల్లింపులో 50% వడ్డీ రాయితీని బాగా వినియోగించుకున్నారు. మొత్తం మునిసిపాలిటీలో ఉన్న పన్ను చెల్లింపుదారులలో ఆస్తిపన్ను డిమాండులో 11 కోట్ల 26 లక్షల రూపాయలలో 8 కోట్ల 80 లక్షల రూపాయలు వసూలు అయినట్లు తెలిపారు. అలాగే నీటి పన్ను చెల్లింపుదారుల్లో 4 కోట్ల 87 లక్షలలో 2 కోట్ల 60 లక్షలు వసూలు అయిందన్నారు. ప్రభుత్వం వడ్డీలో 50 శాతం రాయితీని ఇచ్చిన తదుపరి1447 మంది పన్నులు చెల్లించారు. మొత్తము 89.00 కోట్ల సొమ్ము వసూలు అయినది. పన్ను వసూలు తాడిపత్రి ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి, తాడిపత్రి పురపాలక సంఘ చైర్ పర్సన్ జెసి. ప్రభాకర్ రెడ్డి సహాయ సహకారంతో అనంతపురం జిల్లాలో తాడిపత్రి పురపాలక సంఘం మొదటి స్థానంలో ఉన్నదని తెలియజేశారు.

జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-ఉరవకొండ : అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఏర్పాటు కోసం దళిత, గిరిజనుల, విద్యార్థి, ఎంప్లాయిస్ సంఘాల నాయకులు జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేశారు. సోమవారం స్థానిక గాంధీ హరిజన హాస్టల్ నందు ఉరవకొండ నియోజకవర్గం దళిత గిరిజన ఎంప్లాయిస్, విద్యార్థి,ప్రజా సంఘాల నాయకులు కలిసి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మీనుగ గోపాల్, పాల్తూరు ఆనందరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈనెల 5 బాబు జగ్జీవన్ రావు, 9న ఫాదర్ విన్సంట్ పేర్రర్, 11న మహాత్మ జ్యోతిరావు పూలే,14న డాక్టర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కార్యక్రమాలను నిర్వహించడానికి.అన్ని వర్గాల వారు కలసి జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో ముఖ్యంగా జేఏసీ కన్వీనర్ గా మధుప్రసాద్, కో కన్వీనర్ గా సాకేపురుషోత్తం, కార్యవర్గ సభ్యులుగా బి సాకే రమేష్, పృథ్వి, తమన్న ట్రెజరర్ గా మీనుగా భాస్కర్ ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. 2వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు పూర్తి కమిటీని ఎంపిక చేస్తామని తెలిపారు.

ముస్లింలకు ఎమ్మెల్యే సురేంద్రబాబు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటకల్: గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ముస్లింలకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఈద్గా మసీదు గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులకు ఈదుల్ ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం కుటుంబాలకు లెక్కలేనన్ని ఆశీర్వాదాలు అల్లా ప్రసాదించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో గుంతకల్ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, సీనప్ప, బండారు ఆనంద్, లాయర్ కృష్ణారెడ్డి, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, గుజిరి కాజా పాల్గొన్నారు....

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 1, ఏప్రిల్ 2025

అరాచక శక్తులను ఉక్కు పాదంతో అణచివేస్తాం

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

విశాలాంధ్ర -పెనుకొండ : రాజకీయ, వ్యక్తిగత కక్షల పేరుతో సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, అరాచక శక్తులను ఉక్కు పాదంతో అణచివేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత హెచ్చరించారు. అభివృద్ధికి, సంక్షేమానికి విఘాతం కలిగిస్తూ, హత్యలకు, దౌర్జన్యాలకు పాల్పడిన వారు ఎంతటివారైనా ఉపేక్షించొద్దని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ వి.రత్నకు మంత్రి సవిత ఆదేశించారు. రామగిరి మండలం పాపిరెడ్డి పల్లిలో జరిగిన వ్యక్తిగత ఘర్షణలో కురుబ లింగమయ్య గాయపడి, అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. లింగమయ్య మృత దేహాన్ని స్వగ్రామానికి తీసుకొస్తుండగా, మార్గమధ్యలో మంత్రి సవిత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఘర్షణలో లింగమయ్య మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘటనకు రాజకీయ రంగు పులమడం సరికాదన్నారు. విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు పాలనా దక్షతతో ఇపుడిపుడే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా జోరందుకున్నాయన్నారు. ఇటువంటి సమయంలో సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం సరికాదన్నారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం

విశాలాంధ్ర -పెనుకొండ : గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత అని మంత్రి సవితమ్మ అన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యా లయం నందు,సోమందేపల్లి మండలం నాగినాయన చెరువు,గుడిపల్లి, తుంగోడు, వెలిదడకల, నడింపల్లి, పంచాయతీ లోని నాయకులతో మంత్రి సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామాల్లో ఉన్న సమస్యల గురించి ప్రస్తావించారు. గ్రామాల వారిగా ఎలాంటి సమస్యలు ఉన్నాయన్నది ఆరా తీశారు.ఇప్పటికే అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసామని.. మిగిలిన సమస్యలను ప్రాధాన్యత వారిగా పరిష్కరి స్తామని తెలిపారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.

అర్చకులకు కలెక్టర్ చేతన్ సన్మానం

విశాలాంధ్ర-ధర్మవరం: పుట్టపర్తిలో ఉగాది పండుగను సందర్భంగా చేసుకొని జిల్లాలోని పలువురు అర్చకులను కలెక్టర్ చేతన్ ఘనంగా సన్మానించారు. ఇందులో ధర్మవరం మండలం కూతురు గ్రామంలోని శ్రీ చెన్నకేశవ వినాయక ఆంజనేయ స్వామి దేవస్థానం అర్చకులు ఎం.శాంతేశ్వర ప్రసాదును కలెక్టర్ సన్మానించారు. హిందూపురం మండలం సంతే బిందనూర్ గ్రామానికి చెందిన పి.నారాయణమూర్తి అర్చకులు, దక్షిణామూర్తి స్వామి దేవస్థానం అర్చకులు సత్యనారాయణ శాస్త్రి, బుక్కపట్నం మండలం పి కొత్తకోట గ్రామానికి చెందిన వెంకటేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు పంచరత్నం సుబ్రహ్మణ్య శర్మలను ఘనంగా సత్కరించారు. దేవాదాయ శాఖ తరఫున 62 సంవత్సరాలు పైబడిన అర్చకులకు ఒక్కొక్కరికి పదివేల 116 రూపాయలతో పాటు ప్రశంసా పత్రం పంచే కండువా పండ్లు దేవాదాయశాఖ తరఫున కలెక్టర్‌చే పంపిణీ చేస్తూ శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ధర్మవరం చెన్నకేశవ స్వామి గుడి, దుర్గమ్మ తల్లి ఆలయం ఈవో వెంకటేశులు, అడహక్కు కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ అర్చకులకు అభినందనలు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ధర్మవరం వినాయక కూచిపూడి నృత్యాలయంకు ఐదు స్వర్ణ మంజరి అవార్డులు

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం పట్టణంలో నిర్వహిస్తున్న వినాయక కూచిపూడి నృత్యాలయంకు గురువు శ్రీలేఖ స్వర్ణ గిరీశ్వర, విద్యార్థులకు "స్వర్ణ మంజరి" అవార్డులు వరించాయి.

శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళానృత్య సంస్కృతి సంస్థ వారు, ఈనెల 29- శనివారం రోజున,స్వర్ణగిరి వెంకటేశ్వర దేవస్థానం భువనగిరి హైదరాబాద్‌లో నిర్వహించిన, శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది పురస్కారాలు భాగంగా ధర్మవరం పట్టణానికి చెందిని వినాయక కూచిపూడి నృత్యాలయం ధర్మవరానికి చెందిన స్టూడెంట్స్ కు,సునీత, అమృత,హేమావతి, నవ్యశ్రీ, వన్యశ్రీ, లకు ఐదు అవార్డులు రావడం జరిగిందని, గురువు శ్రీలేఖ తెలిపారు. ఈ సందర్భంగా నృత్య కళాకారులకు గురువుతో పాటు తల్లిదండ్రులు, కళాకారుల అభిమానులు కుటుంబ సభ్యులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

ద్విశతక కవులకు ఉగాది పురస్కారాలు...

కె.హరిప్రసాద్

విశాలాంధ్ర-రొళ్ల: -మండల పరిధిలోని రత్నగిరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత కె.హరిప్రసాద్‌ను సాహితీ చరిత్రలో తెలుగు వెలుగు సాహిత్య వేదిక అరుదైన రికార్డు ఒకే రోజు ద్విశతక కవులకు ఉగాది కవితా పురస్కారాల ప్రధానోత్సవం చేశారు. తెలుగు వెలుగు సాహిత్య వేదిక, ఎస్‌వీ ఫౌండేషన్ సంయుక్తంగా గత నాలుగేళ్లుగా నిర్వహిస్తున్న సాహిత్య, సేవా కార్యక్రమాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన సంస్థలకు గొప్ప గుర్తింపు తెచ్చాయి ముఖ్యంగా మన జాతీయ రాష్ట్రీయ కార్యవర్గ సభ్యుల నిరంతర అక్షర యజ్ఞంతో మన తెలుగు వెలుగు సాహిత్య వేదిక శిగలో మణిహారంలా ప్రతిష్టాత్మకమైన 198 సమావేశంలో గుర్తింపు పొందామనే సంగతిని మీకందరికీ తెలియజేయుటకు సంతోషంగా ఉందన్నారు ఇంతటి ప్రతిష్టాత్మక 198 సమావేశాలు గుర్తింపు పొందటంలో కీలక పాత్ర పోషించిన తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని దాదాపు 200 మంది కవులకు వారి ఫోటోలతో సహా ప్రశంసా పత్రాలను,ద్విశతక కవులకు ఉగాది కవితా పురస్కారాలను ఆదివారం అందజేయటం జరిగిందని, ఇప్పటికే 198 అంతర్జాల కవి సమ్మేళనాలను సహస్ర గంటల పాటు నిర్వహించి సాహితీ చరిత్రలో ఎవరూ అందుకోలేని శిఖరాలకు తెలుగు వెలుగు సాహిత్య వేదిక అందుకుందని చెప్పటానికి గర్వంగా ఉందని సంతోషం వ్యక్తపరిచార.ఈ అద్భుతమైన,అరుదైన ఘట్టానికి మన వేదిక చేరుకోవటానికి కృషి చేసిన తెలుగు వెలుగు సాహిత్య వేదిక కార్యవర్గ కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన సలహాదారులు కిలపర్తి దాలినాయుడు మాస్టారుకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మీసాల చినగౌరి నాయుడుకి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి డాక్టర్ బి.హెచ్.వి రమాదేవికి,తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి డాక్టర్ నవనీత రవీందర్ కి,గౌరవ అధ్యక్షులు గంటా మనోహర్ రెడ్డికి, గౌరవ రాజు సతీష్ కుమార్‌కి పిళ్ళా వెంకట రమణమూర్తికి డాక్టర్ బాలచందర్ సాదే,కి ఊటుకూరు రంగా రావు డాక్టర్ బేతా శారదా దేవి చొప్పదండి రాధ గునాపు శార్వాణి యామిని కొల్లూరు రజిత ప్రకాష్,భానుప్రకాష్ అమృతవల్లి అవధానం రోనింకి మీనాక్షి మేడిశెట్టి యోగేశ్వరరావుకి, మన ఐదు సమూహాలలోని వేలాది మంది కవులు,రచయితలు సాహితీవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ముస్లిం అన్ని రంగాల్లో ఎదగాలన్నదే ధ్యేయం

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి ముస్లిం కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా బాగుండాలన్నదే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. రంజాన్ పండుగలో భాగంగా ధర్మవరం పట్టణంలోని ఈద్గా మైదానంలో జరిగిన సామూహిక ప్రార్థనల్లో వారు ఇరువురు పాల్గొన్నారు. మత పెద్దల సందేశాన్ని ఆయన విన్నారు. అనంతరం ముస్లిం సోదరులను పరిటాల శ్రీరామ్, చిలకం మధుసూదన్ రెడ్డి ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పరిటాల శ్రీరామ్ చిలకం మధుసూదన్ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో నిబద్ధతతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేస్తూ నియమ నిష్టలతో గడిపారన్నారు. నెల రోజులు ఎంతో నిష్ఠతో ఉపవాసాలు ఉండి ఆకలిదప్పుల విలువ తెలుసుకొని పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణా లను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దిశా నిర్దేశం చేసిన మాసం ఇది అన్నారు. మహమ్మద్ ప్రవక్త ఆదేశానుసారం ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదన్నారు. వందలాది మంది ముస్లిం సోదరులు పట్టణంలోని కేతిరెడ్డి కాలనీలోని సమీపంలో గల ఈద్గా మైదానంలో రంజాన్ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ముస్లిం మత పెద్దలు సోదరులు ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. ఈద్గా వద్దకు పెద్ద ఎత్తున ముస్లింలు హాజరై ప్రార్థనలు నిర్వహించారు. తదుపరి ఒకరినొకరు ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

భక్తి శ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు

జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ముస్లిం సోదరులు రంజాన్(ఈద్ ఉల్ ఫితర్) పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. 30 రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి సోమవారం ఈద్గా వద్ద బారులు తీరి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మానవుల మధ్య నెలకొన్న వర్గ వైషమ్యాలు తొలగించి అందరిలో ఆధ్యాత్మిక చింతన కలిగించి జీవితాన్ని ఆనందమయం చేయాలని అల్లాహ్‌ను ప్రార్థించారు. ముస్లింలే కాక ముస్లిమేతరులు కూడా ప్రత్యేక సేమ్యాలతో తయారుచేసిన ఖీర్ తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ముదిగుబ్బలో..

నంబులపూల కుంట్ల..

గోరంట్లలో..

గుడిబండ..

ఫైనల్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన రావుడి జట్టు

విశాలాంధ్ర-అగళి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉగాది, రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన అగళి ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ఫైనల్స్‌లో రావుడి జట్టు విజేతగా నిలిచింది.ఈ జట్టు కు నియోజకవర్గ గ్రీన్ భారత్ ఫౌండేషన్ అధ్యక్షులు, కామరాజు 30 వేలు రూపాయలుతోపాటు ట్రోపి ని అందజేయగా హుళ్లేకేరా బజారంగి వారియర్ జట్టు రెండవ బహుమతి కింద రూ.15 వేల ప్రదాత జడ్పీటీసీ ఉమేష్ రూ.15 వేలతో పాటు ట్రోఫీని అందించారు. అలాగే మూడవ బహుమతి కింద రామాపురం జట్టుకు ఎస్ ఎల్ ఎన్ ఇంజనీరింగ్ వర్క్ మూర్తి 10 వేల రూపాయలు ప్రదానం చేశారు.ఈకార్యక్రమంలో ఎస్ఐ వీరేష్ మండల ప్రధాన కార్యదర్శి జయప్ప ఎంపీటిసి నాగోజి పాల్గొన్నారు.

కలెక్టర్ చేతన్‌చే అభినందనలు అందుకున్న మానస నృత్య కళా కేంద్రం

విశాలాంధ్ర ధర్మవరం : పుట్టపర్తిలో ఉగాది పండుగ సందర్భంగా ధర్మవరం పట్టణానికి చెందిన మానస నృత్య కళా కేంద్రం వారు ప్రదర్శించిన ప్రత్యేక నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కలెక్టర్ మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే మానస చదువుతోపాటు నాట్యం పట్ల ఆసక్తి చూపడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. తాను నేర్చిన నృత్యాలను చిన్నారులకు నేర్పించి పలుచోట్ల ప్రదర్శనలు ఇవ్వడం ఎంతో సంతోషించదగ్గ విషయమని తెలిపారు. తల్లిదండ్రులు కూడా చదువుతో పాటు నృత్యం, క్రీడలు, కరాటే నేర్పావాలన్నారు. అనంతరం కలెక్టర్ చేతుల మీదుగా గురువుతో పాటు శిష్య బృందానికి బహుమతులు ప్రదానం చేసి, గురువు మానసను సన్మానించారు. మానస వివిధ చోట్ల నృత్య ప్రదర్శన ఇవ్వడం, మానసను ప్రోత్సహించిన తల్లిదండ్రులను కలెక్టర్ అభినందించారు.

4 నుంచి సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -ధర్మవరం : పట్టణంలోని రామ్‌నగర్ కొత్తపేటలో వెలసిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ఈనెల 4వ తేదీ నుండి 6 తేదీ వరకు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలను దాతల సహకారంతో నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పామిశెట్టి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు చందా రామాంజనేయులు, పూజారి ఆదినారాయణ, కార్యదర్శి రంగన్న వెంకట రమణ తెలిపారు. సోమవారం ఆలయ అభివృద్ధి కమిటీ తోపాటు సభ్యులు, రాంనగర్, కొత్తపేట, కాలనీ ప్రజలు అందరూ ఇంటింటా కుటుంబాల వద్దకు ప్రజలు ఇచ్చిన నగదు, నిత్యావసర సరుకులను విరాళాలుగా స్వీకరించారు. గత 26 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే ఆలయ 26వ వార్షికోత్సవమును కూడా ఘనంగా నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. 4వ తేదీన ప్రజారోహణం, 5వ తేదీన ఎదురుకోళ్ల కార్యక్రమం, 6వ తేదీన కళ్యాణం తో పాటు అన్నదానం ఉంటుందన్నారు. ఈ ఆలయం 30/4/98 వ తేదీన శంకుస్థాపన, 25/4/99వ తేదీన విగ్రహ ప్రతిష్ఠ, కల్యాణోత్సవం జరిగిందని తెలిపారు కళ్యాణోత్సవ వేడుకలకు రూ.25,000 లనుండి 100 రూపాయల వరకు విరాళాలు సేకరించడం జరిగిందన్నారు. దాతలు బెల్లము, బియ్యము, కందిబేలు, శనగబేలు, రవ్వ ,పామాయిల్, పాలు, పెరుగు తదితర నిత్యావసర సరుకులు 6వ తేదీ వరకు ఇవ్వవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శులు పూజారి లక్ష్మీనారాయణ, పామిశెట్టి చిన్న శ్రీనివాసులు, హరి, రాము, కోశాధికారి రాముడు సహాయ కోశాధికారి హరికృష్ణ, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీనియర్ రాష్ట్ర హాకీ జట్టుకు ధర్మవరం క్రీడాకారులు ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఏప్రిల్ 4వతేదీ నుండి 15వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఝాన్సీ నగరంలో జరుగనున్న 15వ పురుషుల జాతీయ సీనియర్ హాకీ పోటీలలో పాల్గొనే హాకీ రాష్ట్ర జట్టుకు ధర్మవరం క్రీడాకారులు ప్రశాంత్, లోకేష్, ఎంపికైనట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ బంధనాథం సూర్యప్రకాష్ తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మర్చి నెలలో గుంటూరు జరిగిన 15వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్లో శ్రీ సత్యసాయి జిల్లా హాకీ జట్టు రెండవ స్థానం సాధించడం జరిగిందన్నారు. అందులో ప్రతిభ కనబరిచిన ఇద్దరు క్రీడాకారులు రాష్ట్ర జట్టులో స్థానం కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. ఎంపికైన క్రీడాకారులకు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, హాకీ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రెటరీ, బంధనాతం సూర్య ప్రకాష్, హాకీ సత్యసాయి జిల్లా గౌరవాధ్యక్షులు. బండి వేణుగోపాల్, పల్లెం వేణుగోపాల్, హాకీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు బీ.వీ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు, ఉడుముల రామచంద్ర,గౌరీ ప్రసాద్, ఊకా రాఘవేంద్ర, మహమ్మద్ అస్లాం, ట్రెజరర్ అంజన్న, జాయింట్ సెక్రెటరీ అరవింద్ గౌడ్, చంద్రశేఖర్, డైరెక్టర్లు మారుతి, ఇర్షాద్, అమునుద్దీన్, కిరణ్ అభినందనలు తెలియజేశారు.

నేడు పింఛన్ పంపిణీ

మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్

విశాలాంధ్ర -ధర్మవరం: పట్టణంలోని 40 వార్డులలో ఈనెల 1వ తేదీ సోమవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సచివాలయ సిబ్బంది ఇంటింటా వెళ్లి పెన్షను పంపిణీ చేస్తారని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. పట్టణంలో 18,032 మంది పెన్షన్ దారులకు 7 కోట్ల 84 లక్షల 63 వేల 500 రూపాయలను పెన్షన్ దారులకు సకాలంలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులు, విద్యార్థులు, వృద్ధులు, చేనేత, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలు, కళాకారులు, మెడికల్ పెన్షన్‌దారులకు 258 సచివాలయ సిబ్బంది ఇంటింటా పెన్షన్ పంపిణీ చేస్తామని, పెన్షన్ దారులు తమ తమ ఇంటి వద్దనే ఉండాలన్నారు.పెన్షన్దారులు ఎవరికీ కూడా లంచం ఇవ్వరాదని తెలిపారు. సిబ్బంది ఎవరైనా అవినీతికి పాల్పడినట్లు రుజువైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులకు చలివేంద్రం ఏర్పాటు..

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల కోసం యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశామని.. యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి వంకదారి మోహన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిపో మేనేజర్ సత్యనారాయణ హాజరు కావడం జరిగింది. అనంతరం డిపో మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ యువర్స్ ఫౌండేషన్ సంస్థ ఎన్నో వివిధ కార్యక్రమాలను, వివిధ సేవలను గ్రామీణ పట్టణ ప్రాంతాలకు అందించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ముఖ్యంగా ఆర్టీసీ ప్రయాణికులకు ఫిల్టర్ వాటర్ ను అందించడం ప్రయాణికులకు ఒక వరంలాగా మారిందని తెలిపారు. డిపో మేనేజర్ ప్రయాణికులు, అధికారులు, సిబ్బంది తరపున ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు డాక్టర్ సుబ్బారావు, చాంద్ బాషా, గర్రె రమేష్ బాబు, సత్రశాల మల్లికార్జున, ఓవి ప్రసాద్, నామాల శీన, సికిందర్, కౌన్సిలర్ కేత లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని మోపూరుగుండు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు మాట్లాడుతూ దేశ చరిత్రలో మహిళలకు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వెనకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించిన అంబేద్కర్ దేవుడని ఆయన విగ్రహం మా గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో లాయర్ దివాకర్, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, గ్రామస్తులు లోకేష్,బొజ్జప్ప,మహాలింగ, మూర్తి పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న విగ్రహాన్ని వితరణ చేసిన మంత్రి సవిత

విశాలాంధ్ర- పెనుకొండ : గోరంట్ల మండలానికి చెందిన వడ్డెర కులస్తులు తొలితరం స్వాతంత్ర సమరయోధులు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని గోరంట్ల పట్టణంలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ సవితమ్మ గారికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులు,వడ్డే ఓబన్న విగ్రహాన్ని తన సొంత నిధులతోనే అందిస్తానని గోరంట్ల మండల వడ్డెర కులస్తులకు మంత్రి సవితమ్మ హామీ ఇచ్చారు. అనంతరం గుంటూరు నుంచి 9 అడుగుల వడ్డే ఓబన్న విగ్రహాన్ని తీసుకొచ్చి గోరంట్ల మండల వడ్డెర కులస్తులకు మంత్రి అందజేశారు. త్వరలోనే గోరంట్ల పట్టణంలో శ్రీ వడ్డే ఓబన్న విగ్రహాన్ని నెలకొల్పుతామని వడ్డెర కులస్తులు మంత్రికి తెలిపారు. వడ్డే ఓబన్న విగ్రహాన్ని వితరణ చేసినందుకు మంత్రికి గోరంట్ల మండల వడ్డెర సోదరులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఏప్రిల్ 14న జై భీమ్ ర్యాలీని విజయవంతం చేయండి...

విశాలాంధ్ర -పుట్టపర్తి: ఏప్రిల్ 14న భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ ఆధ్వర్యంలో పెనుకొండ వై.జంక్షన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించబోయే జై భీమ్ ర్యాలీ మహాసభకు సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ ,బీసీ,మైనార్టీ, బహుజనులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని వేదిక నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం పుట్టపర్తి సాయి ఆరామంలో బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో జై భీమ్ ర్యాలీ గోడపత్రాలను విడుదల చేశారు. శివరామకృష్ణ మాట్లాడుతూ పూలే,అంబేద్కర్ భావజాలాన్ని, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి, వారు కన్న కలలను నిజం చేయడానికి బహుజనులు ముందుకు రావాలన్నారు. అలాగే పెనుకొండలో తలపెట్టిన ఉద్యమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ "మనమెంతో మనకంత" అనే నినాదంతో ముందుకువెళ్తున్న బహుజన చైతన్య వేదికకు బహుజనుల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆకాంక్షించారు. జిల్లా కురుబసంఘం ప్రధాన కార్యదర్శి రవికుమార్, గౌరవ అధ్యక్షుడు రొద్దం బాబు,గౌరవ సలహాదారులు డివిఎంసి మెంబర్, బీచగానిపల్లి రామాంజినప్ప, ఉపాధ్యక్షుడు రంగేపల్లి నాగరాజు పాల్గొన్నారు.

జిల్లా ఫ్యాప్టో కార్యవర్గం ఎన్నిక ..

విశాలాంధ్ర-నంబులపూలకుంట: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) శ్రీ సత్యసాయి జిల్లా చైర్మన్‌గా గజ్జల హరి ప్రసాద్ రెడ్డి(ఎస్‌టియు),సెక్రటరీ జనరల్‌గా గౌస్ లాజమ్ (డిటియఫ్), కోశాధికారిగా భాస్కర్‌రెడ్డి (హెచ్ఎంఏ)లు ఎన్నికయ్యారు. సోమవారం జూమ్ మీటింగ్‌లో ఫ్యాప్టో చైర్మన్ కోడూరు శ్రీనివాసులు అధ్యక్షతన ఫ్యాప్టో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పరిశీలకులుగా ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి హాజరయ్యారు. సమావేశంలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే కో-చైర్మన్లుగా రామకృష్ణ (ఎన్ ఏ ఏ) షమీవుల్లా(రూటా), డిప్యూటీ సెక్రటరీ జనరల్ గా సుధాకర్ (యుటిఎఫ్) చంద్ర (ఏపిటిఎఫ్ 257) హరిప్రసాద్ రెడ్డి ఏపిటిఎఫ్ 1938), సెక్రటరీలుగా వెంకట నాయుడు (ఏపిపిటిఏ) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలు భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై నూతన కార్యవర్గం చర్చించింది. 20 వేల కోట్ల రూపాయల దీర్ఘకాలిక పెండింగ్ బకాయిలు చెల్లించాలని, పీఆర్సీ కమీషన్ ఏర్పాటు చేసి 30 శాతం మధ్యంతరభృతి ప్రకటించాలని, పెండింగ్ డీఏలు ప్రకటించాలని, 117ను రద్దు - పర్యవసానం, ప్రాథమిక పాఠశాలలను బలోపేతం, శాశ్వత ఉపాధ్యాయ బదిలీల చట్టం, సిపిఎస్ రద్దు, 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని తీర్మానాలు చేశారు. రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు ఏప్రిల్ రెండో తేదీన దీర్ఘకాలిక పెండింగ్ బకాయిల, పిఆర్సీ, మధ్యంతర భృతి, పెండింగ్ డిఏలను ప్రకటించాలని నిర్వహించ తలపెట్టిన కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా, నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలి...

ఎస్సీ సెల్ అధ్యక్షులు డిమాండ్

విశాలాంధ్ర-మడకశిర : మొన్న జరిగిన ఎంపీపీ ఉప ఎన్నికలో భాగంగా వైయస్సార్ పార్టీ గుర్తుపై గెలిచిన రామగిరి మండలం ఎంపీటీసీలను కూటమి ప్రభుత్వం నాయకులు పోలీసుల సమక్షంలోనే వైయస్సార్ పార్టీ ఎంపీటీసీలను అపహరించి తమ అదుపులో ఉంచుకొని ఎలక్షన్ జరగనీయకుండా అడ్డంకులు సృష్టిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న సందర్భంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్ అక్కడికి వెళ్లి వైయస్సార్ ఎంపీటీసీ లను ఎందుకు మీరు అదుపులో ఉంచుకున్నారని అక్కడ ఎంపీపీ ఎలక్షన్ జరగాలి అని ప్రశ్నించినందుకు వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్ మరియు ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ,రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మరియు రాప్తాడు నియోజకవర్గం స్థానిక నాయకుల పై అక్రమ కేసులు పెట్టడం చూస్తే విడ్డూరంగా ఉన్నదని సత్య సాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి కూటమి తీరును ఎండగట్టారు.సోమవారం మీడియా సమావేశంలో నరసింహమూర్తి మాట్లాడుతూ అక్కడ పోలీసులు ప్రవర్తించిన తీరు చూస్తే ఇరు పార్టీల వారికి రక్షణ కల్పించాల్సింది పోయి ఒకే పార్టీకి కొమ్ముకాస్తూ కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఈ కూటమి ప్రభుత్వ పెద్దలను ప్రశ్నిస్తు రామగిరి ఎంపీపీ ఉప ఎన్నిక సజావుగా జరిగేందుకు ఎలక్షన్ కమిషన్ మరియు పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని మా నాయకులపై అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని సత్య సాయి జిల్లా వైయస్సార్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన పోలీసులే దౌర్జన్యం పక్కన నిలబడితే ప్రజలు తిరగబడాల్సి వస్తుందని హెచ్చరించారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 1, ఏప్రిల్ 2025

ఏప్రిల్ 2న కలెక్టరేట్ వద్ద నిరసనను విజయవంతం చేయండి

ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్, ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి

విశాలాంధ్ర-బ్యూరో అనంతపురం : ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న జరిగే కలెక్టరేట్ వద్ద నిరసనను విజయ వంతం చేయాలని సోమవారం ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్, ఎస్టియు జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి కోరారు. యసిపిఎస్, జిపిఎస్‌లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిం చడంతో పాటు2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఒపిఎస్ పునరుద్ధరించాలని.. 12వ పి.ఆర్.సికి కమీషన్‌ను నియమించి ఈలోగా 30 శాతం మధ్యంతర భృతితో పాటు11వ పిఆర్సి బకాయలను, డిఏ బకాయలను, సరెండర్ లీవు బకాయిలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని... కారుణ్య నియామకాలు ప్రభుత్వం చేపట్టాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను తక్షణం ప్రభుత్వం పరిష్కరించాలని, ఆంగ్ల మాధ్యమం తో పాటు తెలుగు మాధ్యమాన్ని కూడా సమాంతరంగా కొనసాగించాలని కోరారు.

రెడీ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్‌ను ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర- పెనుకొండ : పెనుకొండ మండలం దుద్దె బండ క్రాస్ వద్ద ఆర్‌సిపియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, వారి రెడీమేడ్ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్‌ను సోమవారం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినుకొండ ప్రాంతంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిర్మాణరంగము వేగం పంచుకుందని నాణ్యత గల పనులు చేయించుకోవడానికి ఆర్ఎంసి ఎంతగానో ఉపయోగపడుతుందని కాలాతీతం లేకుండా కాంక్రీట్ పనులు చేయడం వలన నిర్మాణరంగం పూర్తిగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

ఇంటి పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేసిన మంత్రి సవితమ్మ

విశాలాంధ్ర-పెనుకొండ : పట్టణంలోని దర్గాపేట నందు ఉప్పర వాడ వీధి నందు గత 15 సంవత్సరాలుగా ఇల్లు కట్టుకొని జీవనం చేస్తున్న పేదలకు వారి, వారి స్థలాలకు మంత్రి సవితమ్మ పొజిషన్ సర్టిఫికెట్లు 25 మందికి పట్టాలు పంపిణీ చేశారు. అదేవిధంగా ఉప్పరవాడ కాలనీలో విద్యుత్ స్తంభాలు, వాటర్ సిస్టం, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయించామని మంత్రి తెలిపారు, ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, కేశవయ్య ,వెంకట రాముడు, రమణమ్మ, షఫీక్, వలీఫీరా, అస్లాం, నన్ను, ఇక్బాల్, షౌకత్, శమున్, షమీ, కౌన్సిలర్ హనుమంతు బాబుల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అశ్వర్థ నారాయణ, చంద్రకాంతమ్మ పాల్గొన్నారు.

మృతిడి కుటుంబానికి న్యాయం చేశారా.. ?

- పీ.హెచ్.ఆర్.సి వివరణ కోరగా స్పందించని హెచ్.ఆర్ సత్య శ్రీనివాస్

విశాలాంధ్ర-యాడికి : మండలంలోని అదాని సిమెంట్ ఫ్యాక్టరీలో 2024 డిసెంబరు 18న యాడికి మండలం బోయరెడ్డిపల్లి వద్ద ఉన్న దాని సిమెంట్ ఫ్యాక్టరీలో కూలర్లో మరమ్మతులు చేస్తుండగా జరిగిన ప్రమాదంలో ఐదుగురు తీవ్రంగా గాయపడగా, ఒకరు మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన ఉద్యోగి, నిట్టూరు గ్రామానికి చెందిన గూడూరు షణ్ముకానందరెడ్డి (30) బెంగళూరులో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. మరమ్మతులు చేపట్టడానికి వెళ్లిన కార్మికులు కూలర్ తలుపులను ఒక్కసారిగా తెరవడంతో నిప్పుకణికలు ఎగిరి వారిపై పడ్డాయి. గాయపడ్డ షణ్ముకానంద రెడ్డిని చికిత్స నిమిత్తం అనంతపురం తరలించారు. మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించగా మూడున్నర నెలలుగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెల్సుకున్న పీ.హెచ్.ఆర్.సి సభ్యులు సోమవారం అదాని సిమెంట్ ఫ్యాక్టరీ హెచ్.ఆర్ సత్య శ్రీనివాస్‌ను కలిసి మృతుడి కుటుబానికి న్యాయం చేశారా అని వివరణ కోరగా కనీసం సమాధానం కూడా చెప్పలేదని మండిపడ్డారు. మృతుడి కుటుంబీకులను కలిసి వారి కోరిక మేరకు న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. తరచు ప్రమాదాలు జరుగుతున్నా యాజమాన్యం డబ్బుతో ప్రజల ప్రాణాలను కొంటూ నిర్లక్ష్యం వహిస్తుందని, సిమెంట్ కర్మాగారంలో జరిగిన ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని అదాని సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ పీపుల్ హ్యూమన్ రైట్స్ జనరల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి,పీపుల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణ స్వామి, పీపుల్స్ హ్యూమన్ రేట్స్ జిల్లా ప్రెసిడెంట్ విశ్వనాథ్, జిల్లా సెక్రెటరీ లింగం చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీ కుందా లక్ష్మీ నారాయణ, తాడిపత్రి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మార్కె మురళి, సెక్రెటరీ చింతా తిరుమలేష్, జాయింట్ సెక్రటరీ మూలింటి శివప్రసాద్ పాల్గొన్నారు.

జై భీమ్ ర్యాలీ కరపత్రాల విడుదల

విశాలాంధ్ర -పెనుకొండ : మండల కేంద్రంలో భారతరత్న బాబా సబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో నేషనల్ హైవే వై జంక్షన్ నుండి చేపడుతున్న జై భీమ్ ర్యాలీ కరపత్రాలను సోమవారం కోనాపురం మరియు మంగాపురం గ్రామాల్లో విడుదల చేశారు, ఈ కార్యక్రమంలో శివ రామకృష్ణ న్యాయవాది హైకోర్టు తోపాటు కోనాపురం గ్రామం నందు రవికుమార్, కోనాపురం మారుతి, కోనాపురం కొల్లప్ప, రామాంజినప్ప, ఆంధ్ర్యూస్, మూర్తి, అంజి డ శేఖర్ తదితరులు పాల్గొన్నారు మంగాపురం గ్రామం నందు మంగాపురం మాజీ గ్రామ సర్పంచ్ చంద్రకాంతమ్మ, ప్రస్తుత కౌన్సిలర్ భాస్కర్ నాయక్, చంద్రకాంతమ్మ మాట్లాడుతూ డాక్టర్ భీమ్రావ్ అంబేద్కర్ ఈ దేశంలో బడుగు బలహీన వర్గాలకు అనేక రకాలుగా సేవలు చేశారు కాబట్టి అతను జయంతి రోజున చేపడుతున్న జై భీమ్ ర్యాలీని తప్పకుండా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోనారాయణప్ప, లక్ష్మణ్ నాయక్, హరిలాల్ నాయక్ . బహుజన చైతన్య వేదిక బృందం పాల్గొన్నారు.

రంజాన్ పండుగకు డీఎస్పీ గట్టి బందోబస్తు

విశాలాంధ్ర- పెనుకొండ : పవిత్ర రంజాన్ పండుగను సోమవారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గాలలో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఇందులో భాగంగా పెనుకోండలోని ఈద్గా సమీపంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు గట్టి బందోబస్తు నిర్వహించి, ట్రాఫిక్‌కు అంత రాయం లేకుండా చేసారు. అలాగే రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు ఈద్గాలో వెళ్లి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్..

విశాలాంధ్ర -బుక్కపట్నం : మతసామరస్యానికి ప్రతీక అయిన రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు అత్యంత భక్తి జరుపుకున్నారు. నెలరోజులు కఠోర ఉపవాస దీక్షలు ఆచరించి సోమవారం రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక జామియా మసీదు నుంచి పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు ర్యాలీగా వెళ్లి స్థానిక దర్గ వద్ద ప్రత్యేక పూజలు ఆచరించారు. మత పెద్దలు ఈద్-ఉల్-ఫితర్ విశిష్టతను వివరించారు. ఒకరినొకరు అలిందనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఘనంగా రంజాన్ పండుగ

విశాలాంధ్ర- కొత్తచెరువు : రంజాన్ పండుగను ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. నెల రోజులపాటు ఉపవాస దీక్షలు ఉండి పండుగ రోజు ముస్లిం సోదరులు చిన్న పెద్ద తాయతర్మం లేకుండా ఈద్ ప్రాంతానికి ర్యాలీగా తరలి వెళ్లారు ధర్మవరం రోడ్డులో ఉన్న నమాజ్ గుట్ట వద్ద దర్గా ప్రాంతంలో ఉన్న ఈద్గా మైదానాల్లో మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఒకరికి ఒకరు ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి కల్యాణం

విశాలాంధ్ర-యాడికి : మండలం కమలపాడు పంచాయతీ పరిధిలోని చింతరాయపల్లి సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి దేవస్థానంలో స్వామివారికి కల్యాణోత్సవం పండితులు హరి స్వామి పవన్ స్వాముల ఆధ్వర్యంలో కళ్యాణానికి గంగవరం రవితేజ దంపతులు రవ్వ మధుసూదన్ దంపతులు ఆసీనులై కళ్యాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు అనంతరం రవ్వ ఫ్యామిలీ ఆధ్వర్యంలో రాత్రి భోజనాలు ఉదయం అల్పాహారము మధ్యాహ్నము విందు భోజనాలు ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమాన్ని అంతా గంగవరం ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. యాడికి నుండి కొత్త రాయుడు కొండకు ఉచిత ప్రయాణ సౌకర్యాలు ప్రసాదం పంపిణీలు లైటింగ్ సౌకర్యముస్వామివారికి కళ్యాణానికి గుడి ప్రాంగ నామంతా శుభ్రం చేయించి అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయించారు. అనంతరం స్వామి వారి గుడికి సంవత్సరం అంతా సహకారం అందించిన వారికి సన్మాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగవరం చంద్రయ్య, శ్రీధర్, శేఖర్, పవన్ ,రాజా ,గుణ ,రవ్వ ఫ్యామిలీ ఆధ్వర్యంలో రవ్వ మోహన్ బాల పుల్లయ్య, పుల్లయ్య, రాము, నితిన్ ,శ్రీహరి, మహేష్, మధు ,తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి రథోత్సవం

విశాలాంధ్ర-గుంతకల్ : కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి రథోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిని ఆలయ ఈఓ, అనువంశిక ధర్మకర్త, అధికారులు, వేద పండితులు, అర్చకులు స్వాగతం పలికారు, అనంతరం అశేష భక్తులతో గుంతకల్ ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి, సీనప్ప, పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, లాయర్ ప్రతాప్, చిప్పిగిరి ప్రతాప్, ఆలయ ఈవో వాణి, అనువంశిక ధర్మకర్త సుగుణమ్మ, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ఉచితంగా పదివేల మొక్కలు పంపిణీ

విశాలాంధ్ర- కళ్యాణదుర్గం : ప్రాణదాత ట్రస్ట్, దుర్గం చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం కళ్యాణదుర్గం పట్టణంలో సోమవారం అక్కమ్మ జాతర సందర్భంగా ఉచితంగా పదివేల మొక్కలను భక్తులకు అందించారు . సామాజిక సేవా కార్యక్రమాలు అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు లయన్ కంబాల తిమ్మారెడ్డి, పాటిల్ ఉదయ్ కుమార్ రెడ్డి, వెలుగు సురేష్ కుమార్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగింది. జాతర సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులకు స్థానిక శాసనసభ్యులు సురేంద్రబాబు చేతులమీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మొక్కల పెంచి వాటిని సంరక్షించాలని గత రెండు సంవత్సరాలుగా జాతర సందర్భంగా వేలాది మొక్కలు అందించిన ఘనత నిర్వాహకులకే దక్కుతుందని ఎమ్మెల్యే అభినందించారు. రానున్న కాలంలో ఈ కార్యక్రమాలను విస్తృతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీటిఎస్ నాయకులు గౌనిపాతిరెడ్డి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

జయరామిరెడ్డి సేవలు అమోఘం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : అధ్యాపకుడిగా విధుల్లో చేరిన కళాశాలలోనే తిరిగి పదవి విరమణ కూడా అదే కళాశాలలో చేసిన ప్రిన్సిపల్ జయరామిరెడ్డి సేవలు అమోఘమని పలువురు కొనియాడారు. కళ్యాణదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా జయరామిరెడ్డి సోమవారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో పాటు పూర్వ విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. చదువు పూర్తి చేసుకుని కాంట్రాక్ట్ అధ్యాపకుడిగా కళ్యాణదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధుల్లో చేరిన జయరామిరెడ్డి తర్వాత కాలంలో రెగ్యులర్ అయినప్పటికీ వివిధ కళాశాలలో పనిచేసి తిరిగి ఇదే కళాశాలలో ప్రిన్సిపల్ గా రావడం మా అదృష్టంగా భావించామని అంచలంచలుగా కళాశాల అభివృద్ధి చేపట్టి పదవి విరమణ చేస్తున్నందుకు ఒ కింత సంతోషంగానూ మరి కొంత బాధగాను ఉందని పలువురు వక్తలు కొనియాడారు. తాను చేపట్టిన ఉద్యోగ ధర్మాన్ని , కళాశాల అభివృద్ధిని గుర్తు చేస్తూ ఒకింత భావోద్వేగానికి గురైన జయరామిరెడ్డి కి ఘనంగా సన్మానించారు.

అలరారిన నాట్య ప్రదర్శన

గురువు బాబు బాలాజీ

విశాలాంధ్ర -ధర్మవరం : ఉగాది పండుగను పురస్కరించుకొని పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉగాది పండుగ వేడుకలను కమిటీ సభ్యులు అర్చకులు సుదర్శనా చార్యులు భక్తులన నడమ అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువు బాబు బాలాజీ, కమలా బాలాజీ, రామ లాలిత్య, వారి శిష్య బృందం చే నిర్వహించిన భరతనాట్యం, కూచిపూడి, అన్నమయ్య సంకీర్తనలకు నాట్యం చేసిన వైనం అందరినీ ఆకట్టుకొంది. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ ఉగాది పండుగ సందర్భంగా ఆలయ కమిటీ వారు అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. 50 మంది చిన్నారులచే నాట్య ప్రదర్శన నిర్వహించడం జరిగిందని, భక్తాదులు ఎంతగానో ఆసక్తిగా తిలకించడం జరిగిందన్నారు. 50 మంది చిన్నారుల నాట్య ప్రదర్శన చేసి వెంకటేశ్వర స్వామికి నృత్య నీరాజనం అందించారు. తదుపరి ఆలయ కమిటీ వారు నాట్యం చేసిన చిన్నారులందరికీ బహుమతులు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువు బాబు బాలాజీ నాట్య ప్రదర్శనలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రదర్శనలు ఇంతకుమునుపే నిర్వహించి ధర్మవరం పేరును ఇనుమడింప చేయడం గర్వించదగ్గ విషయమని తెలిపారు.

అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయండి

మంత్రికి కురుబ ఉద్యోగుల సంఘం వినతి

విశాలాంధ్ర-పెనుకొండ : కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘ సభ్యులు ధర్మవరం మున్సిపాలిటీలో వెంకటేశులు సిటీ మిషన్ మేనేజర్ గా మెప్మా విభాగంలో పనిచేస్తున్నారు. ఇతని విధి నిర్వహణలో అవకతవకలు జరిగినట్లు కొన్ని దినపత్రికల్లో రావడం వల్ల ఈయనను సస్పెండ్ చేయడం జరిగినది. వెంకటేశ్ ఏవిధమైన అవకతవకలకు పాల్పడలేదని.. ఈ అక్రమ సస్పెన్షన్ను వెంటనే ఎత్తు వేయించి ఇతను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మంత్రి సవితమ్మకి కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం వినతిపత్రం అందజేశారు, మంత్రి స్పందిస్తూ వీలైనంత త్వరగా అతన్ని విధులలోకి తీసుకునేలా ప్రయత్నం చేస్తానని మీరు ధైర్యంగా ఉండండి అని భరోసా ఇవ్వడం జరిగింది. కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎప్పుడైనా ఏ సమస్య అయినా తన దృష్టికి తీసుకురావచ్చని 100 శాతం మీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదే విదంగా రాయదుర్గం ఈశ్వరప్ప, మంజునాథ్ విషయం గురించి మంత్రి మా సమక్షంలో డిఇఓ కి ఫోన్ చేసి త్వరగా సస్పెన్షన్ తొలగించి విధులలోకి తీసుకోవాలని చెప్పగా 3-4 రోజులలో సమస్య పరిష్కరిస్తాం అని మంత్రి కి తెలియచేసారు,ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు దండు వెంకటరాముడు ఆర్వేటి పద్మావతి, నాగరాజు, రామకృష్ణ, చిత్రా సూర్యనారాయణ,బిల్లే ఆదినారాయణ, హరికృష్ణ, ఉమెన్ సెల్ ప్రెసిడెంట్ శ్రీదేవి, నారాయణ, శ్రీ నాగార్జున, శంకర్, రమేష్, మల్లికార్జున సోము, మల్లి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

బసవేశ్వర జయంతిని అధికారికంగా ప్రభుత్వమే నిర్వహించాలి

విశాలాంధ్ర, ఉరవకొండ : బసవేశ్వర జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఉరవకొండ నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సమాజం కమిటీ సభ్యుల పేర్కొన్నారు. సోమవారం స్థానిక వీరశైవ కళ్యాణమండపం నందు వీరశైవ సంక్షేమ సమాజం కమిటీ సభ్యులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవి మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 శతాబ్దంలోనే కుల మతాలు అన్నీ సమానమని స్త్రీ పురుషులు అందరూ సమానమేనని చాటి చెప్పడం సమాజంలో అందరూ ఒకటేనని అలాగే హిందూ ధర్మాన్ని వీరశైవ ధర్మాన్ని ఆయన యొక్క వేల ప్రవచనాల ద్వారా చాలామందిని చైతన్యవంతులు చేశారని అలాంటి మహనీయుల యొక్క జయంతిని ఇప్పటికే తెలంగాణలోనూ కర్ణాటక మహారాష్ట్రలోనూ అధికారికంగా ప్రభుత్వాలు నిర్వహిస్తున్నా యని మన ఆంధ్రప్రదేశ్లో కూడా అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వీరశైవ సంక్షేమ సమాజం నాయకులు మాట్లాడుతూ బసవ జయంతి సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున వీరశైవులందరూ ర్యాలీ నిర్వహించి. వీరశైవ పిల్లలు అందరికీ పదవ తరగతి ప్రతిభ పురస్కారాలు వ్యాసరచన పోటీలు నిర్వహించి అదే రోజు విద్యార్థులం దరికీ బహుమతులు అందజేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వీరశైవ సంక్షేమ సమాజం నాయకులు చంద్రిక మల్లికార్జున, పాటిల్ నాగన్ గౌడ్, పాటిల్ నిరంజన్ గౌడ్, గంగవరం ప్రసాద్ తుద్దేకుంట భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ, బొజ్జప్ప, తత్రగల్లు నాగేంద్ర, టీచర్ లోకేష్, వెలిగొండ గంగాధర్, దేశాయి వీరేష్, మోపిడి చంద్రమౌళి, రాజేష్ స్వామి, శివ స్వామి పాల్గొన్నారు.

మాజీ డీలర్ మృతదేహానికి నివాళి అర్పించిన వైసిపి ఇంచార్జ్ ..

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని మోపురుగుండు గ్రామానికి చెందిన మాజీ డీలర్ దేవరాజు కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రోజున తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న మడకశిర నియోజకవర్గ ఇన్చార్జి ఈరలక్కప్ప, స్థానిక సర్పంచ్ జిబి కరుణాకర్,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ డిఎల్ యంజార్ గౌడ్,మృతిని స్వగ్రామనికి చేరుకుని దేవరాజు మృతదేహానికి పూలమలతో నివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో తిప్పేస్వామి, లింగ రాజు, విశ్వనాథ, శ్రీరామప్ప, యం.లింగన్న, మంజునాథ్, బంగారు లింగప్ప, మాలింగప్పలు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఫ్యాప్టో కార్యవర్గం ఎన్నిక ..

విశాలాంధ్ర-నంబులపూలకుంట : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) శ్రీ సత్యసాయి జిల్లా ఛైర్మన్‌గా గజ్జల హరి ప్రసాద్ రెడ్డి(ఎస్టియు),సెక్రటరీ జనరల్‌గా గౌస్ లాజమ్ (డీటీఎఫ్), కోశాధికారిగా భాస్కర్‌రెడ్డి (హెచ్ఎంఏ)లు ఎన్నికయ్యారు. సోమవారం జూమ్ మీటింగ్‌లో ఫ్యాప్టో ఛైర్మన్ కోడూరు శ్రీనివాసులు అధ్యక్షతన ఫ్యాప్టో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పరిశీలకులుగా ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘు నాథరెడ్డి హాజరయ్యారు. సమావేశంలో వీరిని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అలాగే కో-ఛైర్మన్లుగా రామకృష్ణ (ఎస్ఏఏ) షమీవుల్లా (రూటా), డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా సుధాకర్ (యుటిఎఫ్) చంద్ర (ఏపిటిఎఫ్ 257) హరిప్రసాద్ రెడ్డి ఏపిటిఎఫ్ 1938), సెక్రటరీలుగా వెంకట నాయుడు (ఏపిపిటిఏ) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలు భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై నూతన కార్యవర్గం చర్చించింది. 20 వేల కోట్ల రూపాయల దీర్ఘకాలిక పెండింగ్ బకాయిలు చెల్లించాలని, పిఆర్సీ కమీషన్ ఏర్పాటు చేసి 30 శాతం మధ్యంతరభృతి ప్రకటించాలని, పెండింగ్ డీఏలు ప్రకటించాలని, 117ను రద్దు - పర్యవసానం, ప్రాథమిక పాఠశాల లను బలోపేతం, శాశ్వత ఉపాధ్యాయ బదిలీల చట్టం, సిపిస్ రద్దు, 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని తీర్మానాలు చేశారు. రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు ఏప్రిల్ రెండో తేదీన దీర్ఘకాలిక పెండింగ్ బకాయిల, పిఆర్సీ, మధ్యంతర భృతి, పెండింగ్ డిఏలను ప్రకటించాలని నిర్వహించ తలపెట్టిన కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా, నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర-అగళి : మండలంలో సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ముస్లింలకు అత్యంత ముఖ్యమైన పండుగలలో రంజాన్ ఒకటి. కఠోర ఉపవాస దీక్షలు చేస్తూ దైవ ప్రార్థనలతో ఈ మాసమంతా ఆధ్యాత్మికత చింతనతో పేదల పట్ల ప్రేమ అభిమానాలను పెంచుకుంటూ సోదర భావాలతో జరుపుకునేది రంజాన్. రంజాన్ అందరూ ఆనందంగా గడుపుకొంటామని ముస్లిం మైనారిటీ నాయకుడు షౌకత్ అలీఖాన్ అన్నారు.రంజాన్ మాసంలోని తొలి పది రోజులు రహ్మత్ అని పిలుస్తారు. రంజాన్ మాసంలోని రెండో పది రోజులు బర్కత్ అని పిలుస్తారు.రంజాన్ మాసంలోని చివరి పది రోజులు మగ్ఫిరత్ అని పిలుస్తారు. రంజాన్ నెల చివరిలో ఈద్-ఉల్-ఫిత్ర్ పండుగ జరుపుకుంటారు...

రంజాన్ నెలలో తాము ఉపవాసం ఉండి, సామూహిక ప్రార్థనలు చేస్తారు.రంజాన్ నెలలో ఫిత్రా,జకాత్ దానధర్మాలు చేస్తారు. ఈ సందర్భంగా మండలంలోని ముస్లిం సోదరులు అందరూ కలసి ఈద్గా మైదానం వద్దకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం పట్టణంలో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముతవల్లి అలీఖాన్, సభ్యులు షబ్బీర్, షరీఫ్, ఆఫీస్, నిషార్, సాదిక్ ఖాన్, గౌస్ పీర్, షౌకత్ అలీఖాన్, దస్తిగిరి, హుస్సేన్, నూరుల్లా, అబీంసాబ్, వహాబ్ సాబ్, మండలంలోని ముస్లిం మైనారిటీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.